




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 340 | కర్నూలు | బుధవారం, 24 ఏప్రిల్ 2024 | పేజీలు 08 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad




## కేజ్రీవాల్,కవితలకు మరో 14 రోజుల రిమాండ్

- కవిత కేసుపై నేడు మరోమారు విచారణ



న్యూఢిల్లీ, ఏప్రిల్23(శ్రీచక్ర) :

దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి దిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు.

2

# తోడేళ్లంతా ఏకమై యుద్ధానికి వస్తున్నారు

- మంచి చేసిన తనపై కుట్రలతో దూసుకు వస్తున్నారు
- బాబు వెనక దత్తపుత్రుడు, బిజెపి ఉన్నాయి
- మోసాలతో అధికారం చలాయించడం బాబు నైజం
- మీ బిడ్డకు తోడుగా దేవుడి దయ, ప్రజల అండ ఉన్నాయి
- విజయనగరం మేమంతా సిద్ధం సభలో వైస్ జగన్



విజయనగరం,ఏప్రిల్23(శ్రీచక్ర):

తోడేళ్లంతా ఏకమై తనమీదకు యుద్ధానికి వస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పెత్తందార్లకు, నారా కౌరవ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు వెనక బీజేపీ, కాంగ్రెస్ ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఒకరు ప్రత్యక్షంగా మరొకరు పరోక్షంగా మద్దతిస్తున్నాయని విమర్శించారు. ఒక్క జగన్ మీదకు బాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ ఎగబడుతున్నారని మండిపడ్డారు. ఇంత మంది తోడేళ్లు ఏకమై తన మీద యుద్ధానికి వస్తున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 21వ రోజు మంగళవారం విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో కొనసాగుతోంది.

2

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం

- కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు

అమరావతి,ఏప్రిల్ 23(శ్రీచక్ర):

విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో తన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. విశాఖపట్నం జిల్లా ఎండాడ నైట్ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కలిశారు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి నాయకులు. విశాఖ ఉక్కు కర్మాగారం సమస్యను సీఎంకు నివేదించారు కార్మిక సంఘాల నాయకులు. ఇక, ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎం.. రాష్ట్ర ప్రభుత్వం, వైయస్సార్‌సీపీ కూడా స్టీల్ ప్లాంట్ విషయంలో కార్మికులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.. ఈ సమస్యపైమొదటిసారిగా కార్మికుల తరపున రాష్ట్ర ప్రభుత్వమే గళమెత్తింది.. తొలిసారిగా ప్రధానికి లేఖ కూడా రాశామని గుర్తుచేశారు. స్టీల్ ప్లాంట్ కర్మాగారం అంశంపై పరిష్కారాలు కూడా సూచించాం అన్నారు సీఎం జగన్.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేశాం .. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలది రాజీలేని ధోరణి.. ప్రతిపక్ష పార్టీలన్నీ ఇప్పుడు జట్టుకట్టాయి, కూటమిగా ఏర్పడ్డాయి.. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రతిపక్షాలు నైతికతను, విలువలను విడిచిపెట్టాయి.. స్టీల్ ప్లాంట్ విషయంలో వారి వైఖరి ఏంటో బయటపడిందని దుయ్యబట్టారు. శాశ్వతంగా ఇనుప ఖనిజం గనులు కేటాయింపుతో ప్లాంట్ పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు సీఎం.. మిగతా అంశాలు దీనివల్ల పరిష్కారం అవుతాయి.. విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్ వైభవానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాం.. కేంద్ర ప్రభుత్వంపై నిరంతరంగా ఒత్తిడి తీసుకు వస్తూనే ఉన్నాం.. ఈ ఎన్నికల్లో కార్మికుల మద్దతు కోరే నైతికతక వైయస్సార్‌సీపీకే ఉంది.. పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు సీఎం వైఎస్ జగన్.

## రాష్ట్ర ప్రజలందరూ జగనన్న వైపే ఉన్నారు

- సర్వేలు కూడా అనుకూలంగా ఉన్నాయి
- మీడియా సమావేశంలో మంత్రి జోగి రమేష్

అమరావతి, ఏప్రిల్ 23(శ్రీచక్ర):

కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరు వైసీపీ ప్రధాన కార్యాలయంలో మంత్రి జోగి రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ప్రభంజనం ఏ విధంగా వీస్తుందో.. రాష్ట్రంతో పాటు దేశంలో ఉన్న ప్రముఖ సర్వే సంస్థలు కూడా వైసీపీ గెలుస్తుందని చెబుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ కూడా పార్టీ చూడం, కులం చూడం.. జగనన్నకు మాత్రమే ఓటు వేస్తామని చెబుతున్నారని తెలిపారు. పేదల పక్షాన జగన్మోహన్ రెడ్డి ఉన్నారు.. పెత్తందారుల పక్షాన చంద్రబాబు నాయుడు ఉన్నాడని దుయ్యబట్టారు. టీడీపీ ఎన్నారై వింగ్ మీటింగ్లో మాట్లాడిన వీడియో చూపిస్తూ.. మీరు పెత్తందారులు అయినంత మాత్రాన ఆంధ్రప్రదేశ్ లోని ఐదు కోట్ల మంది ప్రజలను వెధవలతో పోల్చడం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలని వెధవలతో పోల్చడం వారి కుసంస్కారంకు అర్థం పడుతుందని.. ఇలాంటివారిని ఉరితీయాలని అన్నారు. చదువుకుని అమెరికా వెళ్లి నాలుగు డబ్బులు సంపాదిస్తూ ఉండేసరికి ఇంత కడుపు మంట ఎందుకని మంత్రి జోగి రమేష్ ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అక్కాచెల్లెళ్లకు అండగా ఉంటూ.. ఆర్థికంగా బలోపేతం చేస్తుంటే ఎందుకు మీకు ఈ కడుపు మంట అని మండిపడ్డారు. మీరు కులహంకారుల లేదా కులపెత్తందారుల అని ప్రశ్నించారు. ఇలాంటి వారు గ్రామాలలో చిచ్చు పెట్టాలని చూస్తే ప్రజలు ఎవరు చూస్తూ ఊరుకోరని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలని డబ్బుతో కొనాలని చూస్తున్నారని.. పేదవారిని ప్రలోభాలకు గురిచేయాలని చూస్తే ఎలక్షన్ కమిషన్ ఈ వీడియోలో మాట్లాడిన వారిపై సుమోటోగా కేసు స్వీకరించి శిక్షించాలని మంత్రి కోరారు. ఎన్నారైలు టీడీపీకి మద్దతు ఇస్తున్న వారందరూ చంద్రబాబును నమ్ముకుంటే నిట్టనిలువునా మునిగిపోతారని తెలిపారు. ఎన్టీరామారావు ఎంతో కష్టపడి పార్టీని నిర్మిస్తే.. చంద్రబాబు వెన్నుపోటు పొడిచి అదే పార్టీని లాక్కున్నాడని దుయ్యబట్టారు. అలాంటి వారికి మీరు మద్దతు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. మీరందరూ జగనన్న వెంట నడవాలి అని సూచించారు.ఎన్నికలలో డబ్బు సంచులు వేసుకొని గ్రామాలలో ఓట్లు కొనేద్దాం అనుకుంటే కుదరదని.. తెలుగు ప్రజలు ఆత్మ అభిమానం ఉన్న వారిని మంత్రి జోగి రమేష్ తెలిపారు. ప్రజలు ఆత్మాభిమానంతో ఉన్నారు.. కాబట్టి 2019లో చంద్రబాబును 23 సీట్లకు పరిమితం చేశారన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అదే ఆత్మ విశ్వాసంతో చంద్రబాబు నాయుడుని కుప్పంలో కూడా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ గల్లంతు అవుతుందని చంద్రబాబు నాయుడు చాపాదిండు సర్దుకుని హైదరాబాద్ వెళ్లిపోతాడని హితవు పలికారు. ఎన్నారైలు కులాలను పెత్తందారులను ప్రోత్సహించవద్దని ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. ఎన్నారైలు గ్రామాలలో మంచి పనులు చేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు. చంద్రబాబు నాయుడుకి మీ ఆత్మ గౌరవాన్ని ఎందుకు తాకట్టు పెడుతున్నారని ప్రశ్నించారు. ఎలక్షన్ కమిషన్ కూడా స్పష్టంగా చెబుతుంది.. గ్రామాలలో ఎవరైనా ప్రలోభాలు పెడితే దొంగ ఓట్లు వేస్తే కేసులు పెట్టాలని.. అభిమానం ఉంటే టీడీపీకి ఓటు వేసుకోవాలని, అంతేకానీ ఇక్కడకొచ్చి డబ్బులు ఖర్చు పెట్టాలి చంద్రబాబు నాయుడు సంకనాకాల టీడీపీని గెలిపించాలి అంటే ఊరుకోబోమని మంత్రి హెచ్చరించారు. అగ్రకులాల్లో ఉన్న పేదవారు సైతం జగనన్న పథకాలు తీసుకుంటూ జగనన్నకు మద్దతు తెలుపుతున్నారన్నారు. మీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన గెలిచేది జగనన్నే అని తెలిపారు. వీడియోలో ప్రజలను వెదవలు అంటూ మాట్లాడిన అతనిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకొని కట్టిన శిక్ష విధించాలని కోరారు. పెనమలూరు నియోజకవర్గంలో పోరంకి, పెనమలూరు కొన్ని ఏరియాలలో దొంగ ఓట్లు వేయాలని చూస్తున్నారన్నారు. అటువంటి దొంగ ఓట్లు వేస్తే వెంటనే అరెస్టు అవుతారని అన్నారు. ఎవరు అలా అరెస్టు అయిన తనకే బాధని.. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో గెలిచేది జోగి రమేష్ అని మంత్రి తెలిపారు. పైన జగనన్న ముఖ్యమంత్రి, ఇక్కడ జోగి రమేష్ ఎమ్మెల్యేగా గెలుపు ఖాయమని తెలిపారు.

## విడదల రజినికి అడుగడుగునా నీరాజనం..!

అమరావతి, ఏప్రిల్ 23(శ్రీచక్ర):

ఏపీలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా విడదల రజనీ పోటీ చేస్తున్నారు. అయితే.. ఎన్నికల ప్రచారం భాగంగా నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు విడదల రజిని. ప్రచారంలో అడుగడుగునా విడదల రజినికి ప్రజలు నీరాజనం పట్టారు. తమ మద్దతు విడదల రజినికే అంటూ నినాదాలు చేశారు. హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. విడదల రజిని ప్రచారంలో భారీగా ప్రజలు పాల్గొన్నారు. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు. అంతేకాకుండా.. నియోజకవర్గంలో ఆమె రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో భారీ ఎత్తున ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా గెలిపిస్తే తాను చేసే అభివృద్ధి పనులపై విడదల రజిని ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు.. నియోజకవర్గం సైతం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ఆమె అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్న నేతలను గమనించాలన్నారు విడదల రజిని.

# కేజ్రీవాల్,కవితలకు మరో 14 రోజుల రిమాండ్

- కవిత కేసుపై నేడు మరోమారు విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి దిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది.కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-ల్లై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు' అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు. జైలు నుంచి బయటికి రావడానికి బెయిల్ కోసం కవిత చేస్తున్న విశ్వప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయ్.! ఎందుకంటే.. ఈ కేసులో కవిత పాత్ర కీలకంగా ఉందని.. ఈడీ, సీబీఐ బలమైన ఆధారాలు చూపిస్తుండటంతో కోర్టుల్లో వరుస షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నాటితో సీబీఐ, ఈడీ కస్టడీ ముగియడంతో.. ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి.. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరగా కోర్టు అనుమతిచ్చింది. మే-7 తారీఖు వరకు కవిత కస్టడీలోనే ఉండనున్నారు. కోర్టు ఆదేశాల మేరకు కవితను మళ్లీ తీహార్ జైలుకు సీబీఐ అధికారులు తరలించారు. కాగా.. ఈసారి కవిత విషయంలో ఎలాంటి కొత్త విషయాలను ఈడీ, సీబీఐ అధికారులు జతచేయలేదు. మరోవైపు.. కవిత కస్టడీ అవసరం లేదంటూ ఆమె తరపు లాయర్ వాదించినప్పటికీ.. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని కాబట్టి మళ్లీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ న్యాయవాది కోరారు. ఈ వాదనల అనంతరం కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ అధికారులు కోర్టుకు అందజేశారు. 60 రోజుల్లో కవిత అరెస్ట్‌పై త్వరలోనే చార్జిషీట్ సమర్పిస్తామని కోర్టుకు ఈడీ తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజునుంచి ఆరోపిస్తున్నారన్న విషయాన్ని మరోసారి కవిత లాయర్ కోర్టుకు వివరించారు. ఈడీ, సీబీఐ అధికారులు చెప్పినవే చెబుతూ చెబుతున్నారని.. కొత్త చెప్పిందేమీ లేదని కవిత లాయర్ న్యాయ మూర్తికి చెప్పారు. ఇలా ఇరువురి వాదనలు విన్న తర్వాత కవితను కస్టడీ ఇవ్వడం జరిగింది. కవిత తరపున న్యాయవాది నితేష్ రానా వాదనలు వినిపించగా... ఈడీ తరపున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. ఈడీ వాదనల అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు బుధవారం వాయిదా వేసింది. రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. ఈడీ వాదనల అనంతరం కవిత తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ ఉపసంహరించుకున్నారంటేనే అర్థం అవుతుంది.. అరెస్ట్ చట్ట విరుద్ధంగా జరిగిందని. కవితకు వ్యతిరేకంగా శరత్, మాగుంట, శ్రీనివాసులు రెడ్డి రాఘవ,బుచ్చిబాబు వాంగ్మూలాలు ఇచ్చారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశాము. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ పిళ్ళై కవిత బినామీగా వ్యవహరించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇవ్వొద్దు. అరెస్ట్‌కు గల కారణాలపై కవిత సంతకం తీసుకున్నాం. గంటల్లో కవితను కోర్టు ముందు హాజరుపరిచాం. కవితను అరెస్ట్ చేయమని ఎలాంటి అండర్ టేకింగ్ ఇవ్వలేదు. కవిత అరెస్ట్ సందర్భంగా ట్రాన్సిట్ ఆర్డర్ అవసరం లేదు. ఈడీ జాతీయ దర్యాప్తు సంస్థ దీనికి దేశమంతా పరిధి ఉంది. పీఎంఎల్‌ఏ చట్టం కనుక అరెస్ట్‌కు ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదు. ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పిళ్ళై ఉన్నారు. ఇండో స్పిరిట్స్‌లో కవితకు 32 శాతం వాటా ఉంది. సౌత్ గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు. దినేష్ అరోరా విచారణ సందర్భంగా అనేక అంశాలను వెల్లడించారు. బుచ్చిబాబు ఫోన్‌లో ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించిన కీలక సమాచారం లభించింది' అంటూ ఈడీ తరపు లాయర్ జోయబ్ హుస్సేన్ కోర్టుకు తెలిపారు.

## మూలం రమేశ్ నామినేషన్ దాఖలు

**నెల్లూరు, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన సిపిఐ(ఎం) అభ్యర్థి కామ్రేడ్ మూలం రమేష్ మంగళవారం ఉదయం నామినేషన్ వేశారు. అంతకు ముందు ఏబీఎం కాంపౌండ్ వద్దనున్న బోసు బొమ్మ సెంటర్ నుండి విఆర్ హై స్కూల్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# తోడేళ్లంతా ఏకమై యుద్ధానికి వస్తున్నాయి

- మంచి చేసిన తనపై కుట్రలతో దూసుకు వస్తున్నారు
- బాబు వెనక దత్తపుత్రుడు, బిజెపి ఉన్నాయి
- మోసాలతో అధికారం చలాయించడం బాబు నైజం
- మీ బిడ్డకు తోడుగా దేవుడి దయ, ప్రజల అండ ఉన్నాయి
- విజయనగరం మేమంతా సిద్ధం సభలో వైస్ జగన్

**విజయనగరం, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

తోడేళ్లంతా ఏకమై తనమీదకు యుద్ధానికి వస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పెత్తందార్లకు, నారా కౌరవ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు వెనక బీజేపీ, కాంగ్రెస్ ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఒకరు ప్రత్యక్షంగా మరొకరు పరోక్షంగా మద్దతిస్తున్నాయని విమర్శించారు. ఒక్క జగన్ మీదకు బాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ ఎగబడుతున్నారని మండిపడ్డారు. ఇంత మంది తోడేళ్లు ఏకమై తన మీద యుద్ధానికి వస్తున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 21వ రోజు మంగళవారం విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా చెల్లూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష కూటమిపై నిప్పులు చెరిగారు. ప్రజలను మోసాలతో వంచించడమే చంద్రబాబు పని అంటూ ధ్వజమెత్తారు. ప్రజలకు మంచి చేసిన జగన్‌పై తోడేళ్లు దాడికి దిగుతున్నాయని దుయ్యబట్టారు. మీ బిడ్డకు తోడుగా దేవుడి దయ, కోట్ల ప్రజల హృదయాలు ఉన్నాయన్నారు. ఎన్నికలప్పుడు కూటమి నమ్మించి మోసం చేస్తుందని మండిపడ్డారు సీఎం జగన్. నమ్మించి మోసం చేసిన కూటమి నేతల్ని 420 అంటారని అన్నారు. చంద్రబాబు వెనక దత్తపుత్రుడు ఉన్నాడని అన్నారు. ఓవైపు జగన్ ఒక్కడే అయితే మరోవైపు తోడేళ్లు ఏకమయ్యాయని విమర్శించారు. మోసాల బాబుకు బుద్ధి చెప్పేందుకు మీరంతా సిద్ధమా?..చంద్రబాబుబు కూటమికి బుద్ధి చెప్పేందుకు మీరంతా సిద్ధమా? అంటూ చెల్లూరు సభకు హాజరైన జనవాహినిని ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు. విజయ నగరం జిల్లాలో మహాసముద్రం కనిపిస్తోందని, శత్రు సైన్యాన్ని చిత్తుగా ఓడించేందుకు మీరంతా సిద్ధమా? అంటూ ప్రశ్నించారు. ఈ ఎన్నికలు.. రాబోయే అయిదేళ్ల భవిష్యత్తును నిర్ణయిస్తాయని, ఓటేసే ముందు ఆలోచించాలన్నారు. తాను 58 నెలల్లో 130సార్లు బటన్ నొక్కి సంక్షేమం అందించాం. దాదాపు 40 పథకాలను పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అందించాం. 2 లక్షల 70 వేల కోట్లు నేరుగా ప్రజలకు అందించాం. నాన్‌డీబీటీ ద్వారా మరో లక్ష కోట్లకు పైగా ఇచ్చాం. మొత్తం రూ. 3 లక్షల 75 వేల కోట్లకు పైగా అందించాం. ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా బటన్ నొక్కి నేరుగా ప్రజల ఖాతాలకు నగదు వేశాం. మీ డ్రీమ్స్‌ను నా స్కీమ్స్‌తో నెరవేర్చాను. పిల్లలను చదివించేందుకు అమ్మఒడి పథకం తీసుకొచ్చాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధన తీసుకొచ్చాను. పిల్లల ఉన్నత చదువుల కోసం విద్యా దీవెన, వసతి దీవెన తెచ్చాం. డ్రీమ్స్ పేదింటి అమ్మది.. స్కీమ్స్ మీ బిడ్డవి అని అన్నారు. అక్కాచెల్లెమ్మల సాధికారత కోసం వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ పథకం తెచ్చాం. వైఎస్సార్ చేయూత తీసుకొచ్చాం. వైఎస్సార్ కాపునేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం తీసుకొచ్చాం. ఇవన్నీ చెబుతూ చంద్రబాబుకు ఎప్పుడైనా ఇంతమంచి ఆలోచన వచ్చిందా అని నిలదీసారు. పేద ప్రజల గురించి ఏ ఒక్కరోజు కూడా చంద్రబాబు ఆలోచన చేయలేదన్నారు. చంద్రబాబు అంటే చంద్రముఖి కాబట్టి ఆ ఆలోచన రాలేదు. అవ్వాతాతల డ్రీమ్స్ నెరవేరుస్తూ ప్రతినెలా రూ.3 వేల పెన్షన్ ఇస్తున్నారు. వాలంటీర్ల ద్వారా ఒకటో తేదీనే ఇంటి వద్దకే రూ. 3 వేల పెన్షన్ అందచేశామని అన్నారు. దేశంలో ఎప్పుడూ జరగని విధంగా ఉద్యోగాలిచ్చాం. 58 నెలల్లోనే 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. 31 లక్ష ఇళ్ల పట్టాలను పేదింటి మహిళలకు ఇచ్చింది మన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నారు. ఇంత మంచి చేసిన మీ అన్నకు రాఖీ కడతారా?. స్టార్ క్యాంపెయిన్లుగా మీరంతా మీ అన్నకు తోడుగా ఉంటారా? అని అడిగారు. ఇకపోతే బాబు పాలనలో స్కీంలు ఉండవు.. స్కాంలు మాత్రమే ఉంటాయి. జన్మభూమి కమిటీలతో చంద్రబాబు దోచుకున్నారు. విజయవాడలో కాల్ మనీ, సెక్స్ రాకెట్ నడపడం తప్ప చంద్రబాబు చేసింది ఏంటి? ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలు చెప్పండని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో రైతు భరోసా కేంద్రం, పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయంగా రైతు భరోసా రూ. 13,500 ఇచ్చాం అన్నారు. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, రూ. 65 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ఎన్నికల అయిపోయాక మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తాడు చంద్రబాబు. నారా కౌరవ సైన్యానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని జగన్ అన్నారు. ఎన్నికలప్పుడు తియ్యటి మాటలు చెప్పి.. ఆ తర్వాత మోసం చేసేవాళ్లను 420లు అని పిలవాలని అన్నారు. 420 మాత్రమే చంద్రముఖి బృందం అని కూడా అంటారన్నారు. పేదల కలల్ని అర్థం చేసుకుని.. దాదాపు 40 స్కీమ్స్ పెట్టామని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి స్కీమ్స్ లేవని అన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలను రోడ్డున పాడేసి.. వారి రక్తాన్ని పీల్చిన చంద్రముఖి పాలననే చూశామని తెలిపారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను గుర్తుచేసుకోవాలని.. అదేవిధంగా మీ బిడ్డ పాలనలో ఎటువంటి మంచి జరిగిందో ఆలోచన చేయాలని సూచించారు. జన్మభూమి కమిటీలతో చంద్రబాబు దోపిడీలకు పాల్పడ్డారని ఆరోపించారు. 2014లో మహిళల కోసం చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారని.. వాటిలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. స్కీమ్‌లతో ప్రజల జేబుల్లోకి డబ్బులు పంపింది ఎవరంటే జగన్ అని అంటారని.. అదే మీ జేబుల్లోని డబ్బును లాక్కున్నది ఎవరంటే చంద్రబాబు పేరు చెబుతారని అన్నారు. డ్రీమ్ ప్రజలదైతే.. స్కీమ్ మీ జగన్‌ది అని తెలిపారు. జగన్ చేసిన పనులు చంద్రబాబు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.

# మాది ప్యాకేజీ పార్టీ కాదు..ప్రజాస్వామ్య పార్టీ

- ఇండియా కూటమి అభ్యర్థి అప్పనర్సకే ఓటేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రచారం

**రంపచోడవరం, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

ప్యాకేజీ పార్టీ కాదు-సిపిఎం ప్రజాస్వామ్య పార్టీ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గిరిజన ప్రాంత పరిరక్షణ, అభివృద్ధి కోసం ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట.అప్పలనర్సకి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ పెద్దపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ? ప్యాకేజీ పార్టీ సిపిఎం కాదని ప్రజాస్వామ్య పార్టీ అని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ విప్లవ పార్టీ ఎర్రజెండా పార్టీ అని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.పోతురాజు, టి.సూర్యనారాయణ మాట్లాడుతూ ? కోసంగినుండి పెద్దపాడు వరకు సుమారు 8 గ్రామాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. రోడ్డు పనులు ఆగిపోయాయని చెప్పారు. చాపరాయి మిద్దగా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి 8 గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర.భాస్కరావు, కొర్ర.దివ్య పాంగి.ఇంద్ర, వంతల.సుబ్బారావు, కొర్ర.నాయుడు, యేడబోయి.తౌడన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తేలికపాటి వర్షాలు

- వడాలులు కూడా వీచే అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

తెలంగాణలో రాగల రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, బుధవారం నుంచి వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం

**రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు**
**అధికారికంగా ప్రకటించకపోవడంతో సర్వత్రా చర్చ**

**ఖమ్మం, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రఘురాం రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. అయితే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ రఘురాం రెడ్డి ఆ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. నామినేషన్ దాఖలు చేసిన రఘురాం రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు. అయితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చెక్ పెట్టేందుకు మంత్రి పొంగులేటి మైండ్ గేమ్ పాలిటిక్స్ చేస్తున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. తన భార్య నందిని కాకుంటే రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని భట్టి డిమాండ్ చేసినట్లు సమాచారం. తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇవ్వకుంటే రఘురాం రెడ్డికి ఇవ్వాలని మంత్రి పొంగులేటి కాంగ్రెస్ చీఫ్ వద్ద డిమాండ్ చేసినట్లు సమాచారం.ఈ ఒక్క సీటుతో మంత్రి పొంగులేటి సీఎం రేవంత్‌రెడ్డికి చెక్ పెట్టారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ సీటు విషయంలో మొదటి నుంచి ఎంతో పట్టుదలతో ఉన్న పొంగులేటి చివరికి తన పంతం నెగ్గించుకున్నారనే చర్చ జరుగుతోంది. పొంగులేటి కుటుంబసభ్యులకు టికెట్ రాకుండా అడ్డుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతగానో ప్రయత్నించినట్టు పార్టీ అంతర్గత వర్గాల సమాచారం. అయినప్పటికీ వాళ్లందరి అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం పొంగులేటి వియ్యంకుడికి టికెట్ ఇవ్వడం రాష్ట్ర పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యానికి చెక్ పెట్టడమేనని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామం సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు ఓ హెచ్చరిక లాంటిదనే చర్చ జోరుగా జరుగుతున్నది.

## రైతులను నమ్మించి మోసం చేశారు

- మండిపడ్డ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్

**కరీంనగర్, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

కాంగ్రెస్ పార్టీ పాలనపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. మార్పు తెస్తాం.. అందరిని ఉద్ధరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామన్నారు. బోనస్ పైసలు దేవుడెరుగు ఉన్న ధాన్యమే కొంటలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో లేవని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని విమర్శించారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణా రావు, జెడ్పీటీసీ శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

శ్రీచక్ర
బుధవారం | ఏప్రిల్ | 24 | 2024
Wednesday | 24 | April | 2024
email: sreechakratelugu@gmail.com



# ఈ ప్రభుత్వానికి పింఛన్ల ఉసురు తగులుతుంది





- అర్హులకు పింఛన్లు అందివ్వకుండా నాయకులు ఏం చేసారు.. టి.జి భరత్

**కర్నూలు, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

ఈ ప్రభుత్వానికి పింఛన్ల ఉసురు తగులుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. మంగళవారం రాత్రి నగరంలోని 9వ వార్డు తెలుగుగేరి ప్రాంతంలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలు, మహిళలు, యువతను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మహిళలు రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వైర్లు, పింఛన్ల సమస్యలను టిజి భరత్ తో మొరపెట్టుకున్నారు. నెలలు గడిచినా కాలువలు శుభ్రం చేయరని చెప్పారు. ఇక చేసేదేమీ లేక తామే సొంతంగా ఇంటిముందు కాలువలు శుభ్రం చేసుకున్నట్లు మహిళలు తెలిపారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూల్ లోని 33 వార్డుల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఏ వీధికి వెళ్లినా కాలువల్లో మురుగు నిండిపోయి ఉంటుందన్నారు. కర్నూల్ నియోజకవర్గంలో ఎంతో మందికి పింఛన్లు అందడం లేదన్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న పింఛన్లు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. లేనిపోని నిబంధనలు పెట్టి సంక్షేమ పథకాలు దూరం చేయడం మంచిది కాదన్నారు. ఈ ప్రభుత్వానికి పింఛన్లు ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు. అందరికీ సంక్షేమం అందిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కర్నూల్ లో అర్హత కలిగిన వారికి ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. తమ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. సరైన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకోకపోతే పరిస్థితులు ఇలాగే ఉంటాయన్నారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం వస్తే బానిసలుగా బ్రతకాల్సిందే అన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అర్హులకు ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించే బాధ్యత తీసుకుంటానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శేషగిరి శెట్టి, శ్రీధర్, శ్రీనివాసులు, పూల రంగడు, సత్యనారాయణ, కుమార స్వామి, రమణ, కుమార్, షెరాజ్ ఆలీ ఖాన్, రహ్మత్ బాషా, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ
# పాలనకు చరమ గీతం పాడండి





- 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా అభివృద్ధి శూన్యం
- ఇసుక, మద్యం దందాతో కోట్లు దోచేశారు
- టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి చరకలు

**పెద్దకడబూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గంలో రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ పాలనకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో చరమ గీతం పాడాలని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండలంలోని హులికన్వి, చిన్నతుంళం, బసలదొడ్డి గ్రామాలలో టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రజలు టీడీపీ రోడ్ షోకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గానికి 15 ఏళ్లు ఎమ్మెల్యే పని చేసిన బాలనాగిరెడ్డి ఏ ఒక్క శాశ్వత పని చేయలేదని, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కేవలం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు విభజించుకొని దోచుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక, మద్యం, భూ దందాలతో కోట్లకు పడగలెత్తారని విరుచుకుపడ్డారు. పెద్దకడుబూరు మండలంలోని పులికనుమ, రాయల చెరువులను చేపల చెరువులుగా మార్చారని విమర్శించారు. ఎమ్మెల్యే దోపిడీకి, వైసీపీ అరాచక పాలనకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి సీఎం గద్దె నెక్కిన జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ ఓటర్లు అధికంగా ఉండడంతో టీడీపీ అధినేత చంద్రబాబు బీసీలకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, బీసీలందరూ ఐక్యమై మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రాఘవేంద్రరెడ్డికి, ఎంపీగా కురువ నాగరాజుకు రెండు సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, జిల్లా నాయకులు విజయ్ కుమార్, టీడీపీ నాయకులు మీ సేవ ఆంజనేయులు, గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న, హులికన్వి సత్యన్న, నాగరాజు, తిమ్మప్ప, నల్లారెడ్డి, రామాంజనేయులు, ఓబులేషు, యల్లప్ప, గంగన్న, బసవ, చిన్నతుంళం వీరేష్ గౌడ్, హనుమంతు, నరశింహులు, చంద్ర, శివ, ఈరన్న, బసలదొడ్డి రాజశేఖర్, నరసన్న, సుధాకర్, రామన్న, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను పరిశీలన

- భద్రత ఏర్పాట్ల పై పోలీసు అధికారులకు పలు సూచనలు , సలహాలు
- జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్

**కర్నూలు, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**





ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా సి. బెలగళ్ పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలైనా పోలకల్ గ్రామం, గొల్లల దొడ్డి గ్రామాలను సందర్శించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అక్కడి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, సి. బెలగళ్ పోలీసుస్టేషన్ ఎస్సై తిమ్మా రెడ్డి ఉన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్రక






**కర్నూలు, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

లిఅంగరంగ వైభవంగా హనుమాన్ శోభ యాత్ర మంగళవారం కర్నూలులో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి , రాష్ట్ర బజరంగ్దళ్ కన్వీనర్ ప్రతాపరెడ్డి ,రాష్ట్ర సహకార దర్శి ప్రామిస్, రాష్ట్ర ధర్మ ప్రసార ఏవీ ప్రసాద్ , రాష్ట్ర సేవా ప్రముఖ గురుమూర్తి, బజరంగ్దళ్ నీలి నరసింహ, కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి, అయోధ్య శేషాచలపతి, మొగిలి రవీంద్ర గౌడ్, జిల్లా సహకార్యదర్శి ఈపూరినాగరాజు గూడూరు గిరిబాబు, జిల్లా బజరంగ్దళ్ గూడూరు రాజేష్, తెలుగు భగీరథ, గుజరాతి సురేష్, మండల హరి, సాయి ప్రణీత్, సాయి తేజ, కరణం రక్షిత్, బాబురావు, ఉపేంద్ర నాయక్, శివకోటి చంద్రశేఖర్, రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్ , రాష్ట్ర మాతృ శక్తి సంయోజక గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన పేదింటి ఆణిముత్యం



**పెద్దకడబూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

పెద్దకడుబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ ఫలితాల్లో పేదింటి ఆణిముత్యం సప్పోగు వంశీ 410 మార్కులతో స్కూల్ టాపరుగా నిలిచారు. కల్లుకుంట గ్రామంలో కూలీ నాలి చేసుకొని జీవనం చేసే మార్తమ్మ, ఉరుకుందుల కుమారుడు సప్పోగు వంశీ పది ఫలితాల్లో పేదింటలో మెరిశాడు. దీంతో తల్లిదండ్రులు మంగళవారం సంతోషం వ్యక్తం చేశారు. తన కుమారుడి ప్రతిభకు కారకులైన ఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం



- తెలుగుదేశం పార్టీలో చేరిన ధర్మపేట మహిళలు
- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

**కర్నూలు, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ పిలుపునిచ్చారు. మంగళవారం మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో ధర్మపేట ప్రాంతానికి చెందిన టిడిపి నాయకుడు తిమ్మప్ప ఆధ్వర్యంలో మహిళలు, యువకులు భారీగా తరలివచ్చి ఆయనకు మద్దతు తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైసీపీ పాలన మళ్లీ రాష్ట్రానికి వద్దన్నారు. పొరపాటున ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే ఘోరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా సమస్యలే ఉన్నాయన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని టి.జి భరత్ పేర్కొన్నారు. కర్నూల్లో 40 ఏళ్లుగా ప్రజాసేవలోనే ఉన్నట్లు ఆయన చెప్పారు. తనను గెలిపిస్తే ప్రజలకు ఐదేళ్లపాటు మంచి పాలన అందిస్తానన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. తమ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఐదేళ్లలో పేదలకు ఇల్లు, ఇళ్ల పట్టాలు అందజేస్తామని తెలిపారు. ఇవన్నీ సక్రమంగా అందాలంటే తనలాంటి సరైన నాయకుడు ఎమ్మెల్యేగా ఉండాలని టి.జి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, టిడిపి నాయకులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# అక్రమ వ్యాపారాలు సాగించే విజయసాయిరెడ్డి

- ప్రజలకు సేవ చేసే వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- ఆత్మకూరులో ఒక అవకాశం ఇవ్వండి ఆనం వెల్లడి






**సంగం, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

మండలంలోని పలు పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం సంఘం మండలంలోని వంగల్లు. జంగాల కండ్రిక. మర్రిపాడు. పంచాయతీలలో ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 13వ తారీకున అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయని ప్రతి ఓటరు సైకిల్ గుర్తుకు ఓటు అనే ఆయుధంతో ప్రజలే తీర్పుని ఇవ్వాలని. ప్రతి ఒక్కరికి రెండేసి ఓట్లు ఉంటాయని ఆ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి మద్యం తయారీ మాఫియాలో అక్రమ వ్యాపారాలు చేసే వ్యక్తిని ఆయన అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సేవ చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు పొందాడని ఆయన అన్నారు. తాను గతంలో ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆనం వెల్లడించారు. మరలా ఇప్పుడు ఆ అవకాశాన్ని ఇస్తే అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నా రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పార్టీ నాయకులు మెట్టు విజయ కృష్ణారెడ్డి. కర్నాటి రవీంద్రారెడ్డి. మెట్టుకూరు వాసుదేవ రెడ్డి. ప్రసాద్ రెడ్డి. మాజీ జడ్పిటిసి సభ్యులు. గంగపట్నం చంద్రశేఖరయ్య. బాలకృష్ణారెడ్డి. షేక్ రసూల్. వినయ్ కుమార్ రెడ్డి చరణ్ కుమార్ రెడ్డి. పార్టీ నాయకులు జనసేన పార్టీనాయకులు. భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తిరగలదిన్నె చెక్ పోస్ట్ వద్ద నగదు స్వాధీనం




**పామూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

ఎన్నికల తనిఖీలలో భాగంగా తిరగలదిన్నె చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వాహనంలో ఏటువంటి ఆధారాలు లేని 2, 57,750 నగదు ను గుర్తించి స్వాధీన పరుచుకున్నట్లు మండల తాసిల్దార్ షాకీర్ పాష, పామూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదుబాబు, ఎన్నికల సిబ్బంది రత్నకుమార్, వీఆర్వో రఫీ, పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ తనిఖీల్లో పామూరు పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు తెలిపారు.

## పామూరులో అడుగంటిన భూగర్భ జలాలు

**దర్శనమిస్తున్న ఖాళీ బిందెలు**

**పామూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**





అసలే మండుటెండలు, వర్షాలు లేవు, చుక్క నీరు కానరాని పరిస్థితి పామూరు పట్టణంలో నెలకొన్నదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో అడుగంటిన భూగర్భ జలాలతో నివాస గృహాల బోర్లలో నీరు రావడం లేదు. గతంలో మాదిరి ట్యాంకర్ల ద్వారా నీరు కొనుక్కోవాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ముందు చూపుతో ఆలోచించి నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని పట్టణ ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైభవంగా కర్రీ వీరభద్ర స్వామి మహా రథోత్సవం





**మంత్రాలయం, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో వెలసిన కర్రీ వీరభద్ర స్వామి మహారథోత్సవం గ్రామ పెద్దలు రాఘవరెడ్డి , కల్లుదేవకుంట సహకార సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి , సర్పంచ్ రవీంద్రనాథ్ రెడ్డి , ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రీ వీరభద్ర స్వామి ప్రతిమకు అర్చకులు తెల్లవారుజాము నుంచే వివిధ అభిషేకాలు , పుష్పాలు తో ప్రత్యేక పూజలు చేసి ,మంగళహారతి ఇచ్చారు. గ్రామస్తులు కర్రి వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాల సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ప్రత్యేక మహారథోత్సవంలో కర్రి వీరభద్ర స్వామి ప్రతిమను ఉంచి ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చి భక్తులు ,గ్రామ ప్రజలు గోవింద నామస్మరణంతో మహారథోత్సవాన్ని పుర విధుల గుండా ఊరేగించారు.. ఈ మహా రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే కర్రి వీరభద్ర స్వామి ని దర్శించుకున్నారు.

**కర్రీ వీరభద్ర స్వామిని దర్శించుకున్న టిటిడి పాలకమండ సభ్యులు :-**

కల్లుదేవకుంట గ్రామంలో వెలసిన కర్రీ వీరభద్ర మహారథోత్సవాన్ని పురస్కరించుకొని వైకాపా సీనియర్ నాయకులు , టిటిడి పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి కర్రీ వీరభద్ర స్వామి కి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం మహారథోత్సవంలో పాల్గొన్నారు. ఈ రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై గోపీనాథ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింధు ప్రియా, వైకాపా నాయకులు విఖ్యాత రెడ్డి , టిడిపి నాయకులు జగన్నాథ్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి , లక్ష్మీ కాంత్ రెడ్డి , భీమేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిద్దవరం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం

**రాపూరు, ఏప్రిల్ 24 (శ్రీచక్ర) :**



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామంలో వెలసి ఉన్న కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి 7వ రోజు పౌర్ణమి శుభ సందర్భంగా సిద్దవరం గ్రామానికి చెందిన కలపాటి మరియు కయ్యూరు వారి ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణోత్సవం పట్టాభిషేకం గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి అమ్మవార్ల కృప కటాక్షము పొందారు ఈ కార్యక్రమంలో కలపాటి మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కయ్యూరు మురళీమోహన్ రెడ్డి, అందిన దామోదర్ రెడ్డి, వేటూరి రాధాకృష్ణారెడ్డి,కోటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మర్లంపూడి తాపిరెడ్డి,కలపాటి శంకర్ రెడ్డి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం కమనీయం..!





- సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న కాకర్ల సురేష్ దంపతులు..!
- ఘన స్వాగతం పలికిన సుంకర వంశస్థులు, అంజినాద్రి వెంకటాద్రి..!

**ఉదయగిరి/వరికుంటపాడు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల ఆలయం నందు శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని రాములోరి కళ్యాణం సుంకర వంశస్థుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చలువ పందిల్లు మామిడి తోరణాలు, వేద పండితుల మంత్రాస్త్రాల నడుమ అత్యంత సుందరంగా అలంకరించిన వేదికపై సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ,కాకర్ల ప్రణీత దంపతులు హాజరయ్యారు. ముందుగా సంకర వెంకటాద్రి అంజనాద్రి లు ఆధ్వర్యంలో స్థానిక గ్రామ నాయకులు కలిసి మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణ కాకర్ల దంపతులకు ఆశీర్వాదాలు అందించారు. ముందుగా ఆలయంలో సీతారాముల స్వాముల వారికి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఉభయ దాతలు సమక్షంలో కాకర్ల సురేష్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధు ఆంద్రా బాల గురువారెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్ కామేపల్లి వెంకటరత్నం పోలుబోయిన శ్రీహరి ఫోలుబోయిన లక్ష్మీనరసయ్య పొద మాధవరావు వెంగళరావు మాజీ సొసైటీ డైరెక్టర్ పావులూరి రవీంద్రబాబు గొడుగులూరి రాయుడు పావులూరు మాలకొండయ్య రవీంద్రబాబు ఎంపీటీసీ సభ్యులు దేవన బోయిన మధు గుంటుపల్లి వెంగమ నాయుడు గుంటుపల్లి నాగభూషణం భోగినేని శ్రీనివాసులు పావులూరి బాబు గుర్రం గోపి శివరామయ్య సుంకర రాధా ఆవుల అరుణ లింగ మాలకొండయ్య కదిరి మోహన్ కదిరి కాంతారావు సరాబు ఉభయకర్తలు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరుగు ఉగ్రన్న నామినేషన్ విజయవంతం చేయాలని ఆత్మీయులను కోరిన ఆకుపాటి

**పామూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**





కనిగిరి నియోజకవర్గంలో ఎన్డీయే కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి జయప్రదం చేయాలని టిడిపి జనసేన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చిన ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు నాయబ్ రసూల్. మంగళవారం ఆకుపాటి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు జరగబోవు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ ప్రక్రియకు సంబంధించి తన మిత్రులకు, అనుచరులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం పై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని మరి ముఖ్యంగా ఆరు మండలాల్లోని వేలాదిమంది కార్యకర్తలను పేరు పెట్టి పిలిచే సమర్థవంతమైన నాయకుడు డాక్టర్ ఉగ్ర అని, అలాంటి వ్యక్తి వెంట నడవడం మనందరికీ గర్వకారణమని ఆయన అన్నారు. రాబోవు ఈ కొద్ది రోజులు ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో అభ్యర్థి పోటీ చేస్తున్నట్లుగా భావించి ఉగ్ర గెలుపుకు సహకరించాలని అదేవిధంగా బుధవారం (నేడు) జరగబోవు ఉగ్రన్న నామినేషన్ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, ఆవుల నారాయణ,ఇండ్ల నరసింహ, నక్క తిరుపతయ్య,చాంద్ బాషా,బ్రహ్మనాయుడు,జె.శ్రీను,ఎన్ వెంకటేశ్వర్లు,జె.రామాంజీ , మురళి, సుబ్రమణ్యం,రవి, వాసు పలువురు ఆకుపాటి మిత్రులు, శ్రేయోభిలాసులు పాల్గొన్నారు.

# వైసీపీకి రాజీనామా చేసిన మెట్టుకూరు చిరంజీవి రెడ్డి





- యువగళం, యువ నాయకుడు నారా లోకేష్ సమక్షంలో మెట్టుకూరు టిడిపిలో చేరిక
- మెట్టుకూరు ను పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన నారా లోకేష్

**ఉదయగిరి/కలిగిరి, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం సీనియర్ వైసీపీ నాయకులు రాష్ట్ర పోలింగ్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మంగళవారం నాడు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి అలాగే వైఎస్ఆర్సిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు సముచితక స్థానం కల్పించి సహాయం చేశారు అని అన్నారు.కానీ మొదలే వెనుకబడిన, మెట్ట ప్రాంతమైన ఉదయగిరి గడచిన ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ఇంకా వెనుకబడిపోయింది. దీనికి కారణం ప్రభుత్వంతో పాటు నియోజకవర్గం లో సుదీర్ఘకాలం ఒకే కుటుంబం కు చెందిన వారు పరిపాలనలో ఉండటం మరీ ఈ ఐదేళ్ల కాలంలో మరింత దయనీయ స్థితికి చేరింది. ప్రభుత్వములో ఉండి కూడా ప్రజలకు ఎలాంటి సహాయ సహకారం అందించలేక ఈ 5 సంవత్సరాలు మనోవ్యధకు గురికావడం జరిగింది అని తెలిపారు. దేవుడిదయవల్ల నాకు ఒక్క అవకాశం వస్తే మెట్టప్రాంత ప్రజల దశాబ్దాల కలలను సాకారం చేసుకునేలా సేవ చేయగలనని నమ్మి ఆదిశగా ప్రయత్నించాను. అయినా తిరిగి అదే కుటుంబమునకు చెందిన వారికి వైయస్ఆర్ టికెట్టు ప్రకటించడం గడిచిన 8 నెలలు యథావిధిగా వారి అహంకార పూరిత వైఖరి మా నియోజకవర్గ ప్రాంత అభివృద్ధిని, పేదప్రజల క్షేమాన్నీ కాంక్షించే నాకు మనోవేదన కలిగిస్తుంది. అందుకని నియోజకవర్గ అభివృద్దే ప్రాధాన్యతగా అలాగే నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలే శిరోదార్యంగా భావించి, జగన్మోహన్ రెడ్డి కుటుంబం మీద నాకున్న అపార గౌరవాన్ని సైతం పక్కన పెట్టి బాధాతప్త హృదయంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా చాలా రోజులుగా నాకు జరుగుతున్న అవమానకరమైన రాజకీయ సమీకరణాలను చూశాక రాజకీయాలకు దూరంగా ఉండాలని మొదట నిర్ణయించుకుని మౌనంగా ఉండిపోవడం జరిగింది అని అన్నారు. సొంత నిధులు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఉమ్మడి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి కాకర్ల అటువంటి వ్యక్తులు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయగలరని నమ్మకంతో వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాను. గత రెండు సంవత్సరములుగా మా ఉదయగిరి నియోజకవర్గం లో తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానమును సంపాదించుకున్న కాకర్ల సురేష్ సేవాబావాన్ని గుర్తించి , నా వల్ల కాకపోయినా కనీసం నా ప్రాంత ప్రజలకు మంచి జరగాలంటే ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు రాజకీయాలకు అవసరం అని బావించి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థిగా వస్తున్న కాకర్ల సురేష్ ని అదే విధంగా మన ప్రాంతంలో గడచిన కొన్ని సంవత్సరములుగా వాటర్ ప్లాంట్లు ఏర్పాట్లు లాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎన్డిఏ ఎంపీ అభ్యర్థిగా వారిని గెలిపించుకునేలా నా మద్దతు ప్రకటించాలని నిర్ణయించుకున్నాను. ప్రజాసేవలో ఒకే బావ సారూప్యత కలిగిన వీరిద్దరి నాయకత్వంలో మా ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగి తీరుతుందని నాకు సంపూర్ణ విశ్వాసం కలగడంతో, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కుమారుడు నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు నారా లోకేష్ మాట్లాడుతూ ఉదయగిరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అలాగే పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అలాగే సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ నాయకులు కాకర్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వింజమూరులో కాకర్ల ప్రచారం





**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నామినేషన్ వేసిన అనంతరం వింజమూరులోని స్థానిక బస్టాండ్ నుండి తన ప్రచారాన్ని కొనసాగించారు. బస్టాండ్ నుండి ప్రతి దుకాణాన్ని సందర్శిస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. దుకాణదారులు ఆత్మీయత అనురాగాలు చూపించారు. మా ఓటు మీకే నాన్న అంటూ సన్మానాలు చేశారు. వినూత్న రీతిలో కాకల సురేష్ ఓట్లను అభ్యర్థించారు. తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాల్సిందిగా ఓటర్లను వేడుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలను తీరుస్తామని తెలిపారు అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పిప్పి చేస్తుందని ఈ బాధలను తట్టుకునేందుకు శక్తి ఉండదని తెలిపారు. కావున నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం అధికారులకు రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉంటుందని అందుకు ప్ర తి ఎమ్మెల్యే గెలవాలని ఆయన తెలిపారు.ప్రస్తుతం తెలుగుదేశం వైపు ప్రజలంతా చూస్తున్నారని తెలుగుదేశం కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ దంతులూరు వెంకటేశ్వరరావు చల్లా శ్రీనివాసులు గుడా నర్సారెడ్డి వనిపెంట వెంకటసుబ్బారెడ్డి కే ఎస్ నాయుడు షేక్ అబ్దుల్ నబి గంగ పట్ల వెంగయ్య యన్నం రామచంద్రారెడ్డి బండారు సత్యనారాయణ కదిరి వెంకట రంగారావు మంచాల శ్రీనివాసులు నాయుడు కే శ్రీనివాసులు నాయుడు షేక్ మహబూబ్ బాషా భయపు రెడ్డి కేశవలురెడ్డి దొరస్వామి నాయుడు ఆరికొండ శ్రీనివాసులు నూతలపాటి జయలక్ష్మి గణపం సుదర్శన్ పాములపాటి మాల్యాద్రి రెడ్డి పెరుమాళ్ళు పెద్దేటి చెన్నయ్య కె చెన్న కృష్ణయ్య దంతులూరు ప్రవీణ్ కోడూరు నాగిరెడ్డి బిజెపి మండల అధ్యక్షులు డేగ మధు యాదవ్ జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ ఇతర తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమం ను విజయవంతం చేయండి

- గంటా రమణయ్య (పామూరు మండల వైసీపీ సీనియర్ నాయకులు)



**పామూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

ఈనెల 25వ తేదీ గురువారం కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమమును పామూరు మండలం నుంచి భారీగా వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పామూరు మండల వైసీపీ వైసీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గంటా రమణయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు అయిన దద్దాల నారాయణ యాదవ్ గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనిగిరి సీటును కానుకగా ఇవ్వాలని వారన్నారు.

## ఉగ్రన్న ఎమ్మెల్యే కావడమే ఏకైక లక్ష్యం

- ఉగ్ర నామినేషన్ కు వేలాదిగా తరలిరండ
- మద్దిశెట్టి రమాదేవి (ఐ టీడీపీ మహిళా కోఆర్డినేటర్)

**పామూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**



డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యే కావడమే ఏకైక లక్ష్యంగా గడచిన మూడు సంవత్సరాలుగా అవిశ్రాంత కృషి చేస్తున్నానని కనిగిరి నియోజకవర్గ ఐ టి డి పి మహిళా కోఆర్డినేటర్ మద్దిశెట్టి రమాదేవి అన్నారు. నేడు జరుగు ఉగ్ర నామినేషన్ కొరకు పామూరు మండలం నుంచి టిడిపి జనసేన బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, డాక్టర్ ఉగ్రకు సంఘీభావం ప్రకటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉగ్ర గెలుపు వాయిస్ ప్రజల్లోకి బలంగా వెళ్లిందని, అలాగే మెజారిటీ కూడా అలాగే ఉండాలని ఆమె సూచించారు. రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు.

## డాక్టర్ ఉగ్ర నామినేషన్ ను జయప్రదం చేయండి

- కనిగిరిలో పండుగ వాతావరణం కనబడాలి
- పందిటి హరీష్ (టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు)

**పామూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**




కనిగిరి నియోజకవర్గంలో ఉగ్ర గెలుపు వాయిస్ ప్రజల్లోకి బలంగా వెళ్లిందని, అలాగే మెజారిటీ కూడా బలంగా ఉండాలని టిడిపి జనసేన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చిన టిడిపి పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు పందిటి హరీష్. మంగళవారం తన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు జరగబోవు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ ప్రక్రియకు సంబంధించి తన మిత్రులకు, అనుచరులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. హరీష్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం పై పూర్తి అవగాహన కలిగిన, ముఖ్యంగా ఆరు మండలాల్లోని వేలాదిమంది కార్యకర్తలను పేరు పెట్టి పిలిచే సమర్థవంతమైన నాయకుడు డాక్టర్ ఉగ్ర అని, అలాంటి వ్యక్తి వెంట నడవడం మనందరికీ గర్వకారణమని ఆయన అన్నారు. రాబోవు ఈ కొద్ది రోజులు ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో అభ్యర్థి పోటీ చేస్తున్నట్లుగా భావించి ఉగ్ర గెలుపుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
రాజమండ్రి

# అమలాపురం పార్లమెంటు స్థానానికి ఆరుగురు అభ్యర్థులు ఎనిమిది సెట్లు దాఖలు!







- జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా
- ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు రెండు సెట్లు నామినేషన్లు దాఖలు.

**రామచంద్రపురం, ఏప్రిల్23(శ్రీచక్ర) :**

అమలాపురం పార్లమెంట్ స్థానానికి మంగళవారం ఆరుగురు అభ్యర్థులు 8 నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హిమాన్ను శుక్లా తెలిపారు. ఇందులో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ తరపున భూసిం రమణమ్మ ఒక సెట్టు నామినేషన్ పత్రాలను అందజేసారు .అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాపాక వరప్రసాదరావు రెండు సెట్లు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎడ్ల రాజేష్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా ఇసుకపట్ల ఇమ్మానియేల్ కుమార్ ఒక సెట్, బహుజన్ సమాజ్ పార్టీ తరపున యాళ్ల దొరబాబు రెండు సెట్లు, అలాగేరో స్వతంత్ర అభ్యర్థి గుడే వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు.

# కోలాహలంగా కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ పర్వం!







- ఏడు అసెంబ్లీ స్థానాల పరిధిలో 26మంది అభ్యర్థులు 36నామినేషన్లు దాఖలు
- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా వెల్లడి

**రామచంద్రపురం, ఏప్రిల్23(శ్రీచక్ర) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం మంగళవారం కూడా కోలాహలంగా కొనసాగింది. 5వ రోజు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు స్వతంత్రులుగా 26 మంది అభ్యర్థులు మొత్తం 36 నామినేషన్లు పత్రాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. మంగళవారం అమలాపురం పార్లమెంటరీ సభ్యుని స్థానానికి ఆరుగురు అభ్యర్థులు 8 నామ పత్రాలు దాఖలు చేశారని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పార్లమెం ట్ రిటర్నింగ్ అధికారి హిమాన్ను శుక్లా తెలిపారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ తరపున భూసిం రమణమ్మ ఒక సెట్టు నామినేషన్ పత్రాలను సమర్పించారు వైయస్సార్సీపి తరపున రాపాక వరప్రసాదరావు రెండు సెట్లు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎడ్ల రాజేష్ ఒక సెట్,, స్వతంత్ర అభ్యర్థిగా ఇసుకపట్ల ఇమ్మానియేల్ కుమార్ ఒక సెట్, బహుజన్ సమాజ్ పార్టీ తరపున యాళ్ల దొరబాబు రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా గుడే వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు

**రామచంద్రపురం నియోజకవర్గంలో..**

రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం ఆర్డీవో కార్యాల యంలో బహుజన సమాజ్ పార్టీ తరపున మాత రాణి రెండు సెట్లు నామినేషన్ పత్రాలను, బహుజన సమాజ్ పార్టీ తరపున మరో అభ్యర్థి మాతమంగాదేవి ఒక సెట్టు నామ పత్రాలు, భారత చైతన్య యువజన పార్టీ తరపున బర్ల వెంకట శ్రీనివాసరావు ఒక సెట్టు, భారతీయ చైతన్య యువజన పార్టీ తరపున మరో అభ్యర్థి బర్ల పార్వతి ఒక సెట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున కోట వరలక్ష్మి ఒక సెట్టు, స్వతంత్ర అభ్యర్థిగా ప్రవీణ్ కుమార్ లంక ఒక సేట్టు నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎస్ సుధాసాగర్ వారికి సమర్పించారు. ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి. స్వతంత్ర అభ్యర్థిగా దంగేటి మహేష్ బాబు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు, కూటమి తెలుగుదేశం అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిరాజు) రెండు సెట్లు నామినేషన్ పత్రాలను కూటమి తెలుగుదేశం తరపున వెంకట పృధ్వీరాజు దాట్ల ఒక సెట్ నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి,కోనేరు రంగారావు కమిటీ ప్రత్యేక ఉప కలెక్టర్ వి మదన మోహన్ రావు కు సమర్పించారు. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ తరపున గొల్లపల్లి శ్రీధర్ ఒక సెట్టు, వైయస్సార్ కాంగ్రెస్ తరపున గొల్లపల్లి సూర్యారావు రెండు సెట్లు, జనసేన తరపున దేవ వరప్రసాద్ ఒక సెట్టు స్వతంత్ర అభ్యర్థిగా మత్తి జయప్రకాష్ ఒక సెట్టు నామ పత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ , రిటర్నింగ్ అధికారి ఎస్ నుపూర్ అజయ్ వారికి సమర్పించారు కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం బహుజన సమాజ్ పార్టీ తరపున కాండ్రు వెంకటేశ్వరరావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా రాయుడు రాజు ఒక సెట్ నామ పత్రాలను, వైఎస్ఆర్సిపి తరపున జగ్గిరెడ్డి చిర్ల మూడు సెట్ల నామ పత్రాలు, చిర్ల లావణ్య అనే లక్ష్మి కోటేశ్వరి రెండు సెట్ల నామ పత్రాలు రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ జివివి సత్యనారాయణ తెలిపారు. పి .గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం జనసేన తరపున గిడ్డి సత్యనారా యణ రెండు సెట్లు , జై భీమారావు భారత్ పార్టీ తరపున దుక్కిపాటి విజయచంద్ర ఒక సెట్టు , జై భారత్ నేషనల్ పార్టీ తరపున కోట బాలకృష్ణ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా ఇసుక పట్ల ఇమ్మానియేల్ కుమార్ ఒక సెట్ నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి జడ్పీ సీఈవో ఏ శ్రీరామ చంద్రమూర్తికి సమర్పించారు. అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి మంగళవారం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున అయితాబత్తుల సుభాషిని రెండు సెట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మరో అభ్యర్థి అయితా బత్తుల కుమార్ సింగ్ రెండు సెట్లు, బహుజన సమాజ్ పార్టీ తరపున పాలమూరు మోహన్ బాబు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా చుట్టుగూళ్ల వీర వెంకట సత్యనారా యణ ఒక సెట్టు,, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున బి ఐశ్వర్య ఒక సెట్ నామ పత్రాలు రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ జి కేశవర్ధన రెడ్డి కి సమర్పించారు. మండపేట అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి మంగళవారం నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ డివిఎస్ ఎల్లారావు తెలిపారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలి!

- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా
- ముమ్మరంగా కొన సాగుతున్న నామినేషన్ల పర్వం
- 29 న సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా విడుదల
- పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు
- బైకులు సైరన్ తొలగించి సౌండ్ పొల్యూషన్ గావిస్తః ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు




**రామచంద్రపురం, ఏప్రిల్ 23(శ్రీచక్ర) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందిం చాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్ను శుక్లా కోరారు.ఈమేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో పురోగతి అంశాలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అమలాపురం పార్లమెంట్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నామినేషన్ల పర్వం ముమ్మరంగా కొనసాగుతుందని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని ఎన్నికల సంఘం చేపట్టిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు ప్రశాంత స్వేచ్ఛాయుత వాతావరణం లో నిష్పక్షపాతంగా నిర్వహించడంలో రాజకీయ పార్టీలు పూర్తిగా సహకారం జిల్లా యంత్రాంగానికి అందించాలని సూచించారు.ఈ నెల 25 తేదీ నామినేషన్ పర్వం ముగుస్తుందని అభ్యర్థులు చెక్లిస్ట్ ప్రకారం ఇంకా సమర్పించవలసిన పత్రాలను అదే రోజు మధ్యాహ్నం మూడు గంటల లోపు తప్పనిసరిగా సమర్పించాలని లేనిపక్షంలో అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించే అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. 26న నామినేష న్ల పరిశీలన 29న నామినేషన్ లో ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని 29వ అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను సాయంత్రం ప్రకటిస్తారని ఆయన తెలిపారు మే 13న ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను గావించా మని ఆయన తెలిపారు. పోటీలో అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన సమ యంలోనే ప్రచారం గావించాలని సూచించారు. లేని పక్షంలో ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద తీసుకునే చర్యలకు బాధ్యులు కావలసి ఉంటుంది అన్నారు ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తీసివేసి సౌండ్ పొల్యూషన్ గావిస్తూ ప్రచారం నిర్వహించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద నిరంత రాయంగా నిఘా కొనసాగుతుందని మద్యం, నగదు మత్తు పదార్థాలు బహుమతులు బల్కుగా అక్రమ రవాణా కాకుండా అరికట్టే చర్యలు బలోపేతం చేయడం జరిగిందన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన చర్యలపై ప్రూఫ్లు ఆధారాలతో సి -విజల్ యాప్ లో అప్లోడ్ చేసి పంపించాలని సూచించారు. అక్రమ రవాణా పై ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాటిస్టికల్ సర్వే లెన్స్ బృందాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, బిజెపి తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వ రరావు బహుజన సమాజ్ పార్టీ తరపున కాశీ లక్ష్మి భవాని ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రవీణ్ కుమార్ సిపిఎం తరపున కారం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాల నామినేషన్‌లో పాల్గొన్న మంత్రి

- పార్టీ ఆదేశాల మేరకే పాల్గొన్నట్లు ప్రకటన

**హైదరాబాద్, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచన మేరకు, పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్‌లో పాల్గొన్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు,రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుందని ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని ఇందిరా భవన్‌లో డీసీసీ అధ్యక్షుడు, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మొదటి దశ ఓటింగ్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ వెన్నులో వణుకు పుడుతోందనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఆస్తులు పంచుతుందని మోదీ చెప్పడం బాధాకరమన్నారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని వర్గాలకు ప్రాతినిథ్యం వహించాల్సిన మోదీ నీచంగా మాట్లాడారని మండిపడ్డారు.ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య పాలనపై ఆ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని విమర్శించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మాట్లాడిన వీయోడును వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పరిపాలించింది. ప్రజలంతా గమనించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీజేపీకి ఓటేస్తే దేశ సమగ్రతకే ప్రమాదకరమన్నారు.

# జన సునామీ నడుమ మేరీగ మురళీధర్ నామినేషన్






- నామినేషన్ ర్యాలీ ఘట్టానికి పోటెత్తిన జనం
- జై జగన్, జై మురళి అన్న కేరింతలతో హెూరెత్తిన గూడూరు

**గూడూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర):**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరీగ మురళీధర్ నామినేషన్ ఘట్టం జనసునామి ని తలపించింది. ఈ నామినేషన్ కార్యక్రమానికి గూడూర్ అర్బన్, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన జనాభా పోటెత్తింది. జై జగన్, జై జై జగన్, జై మురళన్న అంటూ పట్టణంలో కేరింతలతో హెూరెత్తించారు. నామినేషన్ ర్యాలీ సత్రపువీధి నుండి మొదలై బజారువీధి,గాంధీబొమ్మ,బొడ్డు చౌక,సంగం ధియేటర్ కూడలి మీదుగా ఆసుపత్రి రోడ్డు,పాతబస్టాండు,సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపం వరకు కొనసాగింది.ఈ భారీ ర్యాలీలో అభ్యర్థి మురళీధర్ తో పాటు స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,ఎల్లసిరి గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని గూడూరు, కోట, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు మండలాలను భారీ సంఖ్యలో పార్టీ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు తరలివచ్చారు.దీంతో ప్రధాన రహదారులు జనంతో కిక్కిరిసాయి.ముందుగా పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో అభ్యర్ది మేరిగ మురళీధర్,స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,పరిశీలకులు ఎం.ఆర్.సి రెడ్డి,చేవూరు విజయమోహన్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యురాలు యామిని,బోమిడి శ్రీనివాసులు, నాగులు,నరేంద్ర రెడ్డి,కోడూరు కల్పలత, గూడూరు శ్రీనివాసులు రెడ్డి,పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,పట్టణ అద్యక్షుడు బోమిడి శ్రీనివాసులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడ నుండి చైతన్య రధంతో ర్యాలీ మొదలైంది..నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మద్యగా ర్యాలీ కొనసాగింది.మార్గ మద్యలో ఉన్న పెద్ద మసీదులో వారు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.బజారువీధి,గాంధీ బొమ్మ,బొడ్డు చౌక,సంగం ధియేటర్,ఆసుపత్రి రోడ్డు,పాతబస్టాండు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.తప్పెట్లు,తీన్మార్ బ్యాండ్,కీలు గుర్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అడుగడుగునా బాణా సంచా పేలుస్తూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.డీజే పాటలకు యువతీ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపద్యంలో పలు కూడళ్ళ ప్రాంతాల్లో నాయకులు తాగునీటి వసతి కల్పించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా నామినేషన్ ఘట్టం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్ చక్రవర్తి,సురేష్ రెడ్డి,మహేంద్ర రెడ్డి,కోదండ రామయ్య,సాయి,బాలిబోయిన రమేష్, షంషీర్, ఇమ్రాన్,హాషిమ్, పెంచల్ రెడ్డి, బుజ్జి,రుదీప్ రెడ్డి,నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ద్రోహులలకు బుద్ధి చెప్పే సమయం అసన్న మైంది

- లోకల్ కాకపోయినా లోఫర్ రాజకీయాలు చేయను
- గూడూరు ప్రజలు నకిలీలు కాదు రియాల్టీని కోరుకుంటారు
- ఆత్మవిశ్వాసంతో చెప్తున్న డబుల్ డిజిట్ తో గెలుస్తా
- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

**గూడూరు రూరల్, ఏప్రిల్ 23 (శ్రీచక్ర):**

వైసిపి లో ఎమ్మెల్యే,ఎంపి లగా గెలిచి పార్టీలు మారి నేడు అదే పార్టీపై విమర్శలు చేసే నమ్మక ద్రోహులకు బుద్ధి చెప్పే ఆసన్నమైందని గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళిధర్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ కు వైసీపీ ఎమ్మెల్యే మేరిగ మురళిధర్ నామపత్రాలను వైసిపి నాయుకులతో కలిసి అందజేశారు అనంతరం ఆయన మీడియా గ్యాలరీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను నాన్ లోకల్ అంటూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ చేస్తున్న విమర్శలు పసలేనివనిఅన్నారు.. నాపై విమర్శలు చేసే తెదేపా అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ కు ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు స్థానికుడు కాదు అన్న విషయం గుర్తుకు రాలేదా అని సూటిగా ప్రశ్నించారు. నేను లోకల్ కాకపోయినా లోఫర్ మాత్రం కాదని ఘాటైన పదజాలాన్ని విమర్శిస్తూ కౌంటర్ ఇచ్చారు. తన చుట్టూ రౌడీలు ఎవరూ లేరని, నేర చరిత్ర కలిగిన వారు పార్టీలోకి వస్తానని చెప్తే, సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు నా రాజకీయ చరిత్రలో మైనస్ లు ఏమీ లేవని తనపై అభూత కల్పనలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. గూడూరు ప్రజలు నకలు కాదు రియాలిటీని కోరుకుంటారని అన్నారు. గతంలో ఫాల్స్ అట్రాసిటీ కేసులు పెడుతూ అనేకమందిని ఇబ్బందులకు గురి చేసినట్లు చెప్పారు. తాను వస్తే పరిస్థితి అలా ఉండదని చెప్పారు. గూడూరు ప్రజలు ప్రశాంత పాలన కోరుకుంటున్నారని... తాను గెలిచిన. తర్వాత సంస్కారవంతమైన రాజకీయాలు గూడూరు ప్రజలకు అందిస్తానని మరోసారి వెల్లడించారు. 14 ఏళ్ల బాబు పరిపాలనలో ప్రజలు గుర్తుంచుకునే ఒక్క పథకం లేదని విమర్శించారు. అటువంటి చంద్రబాబు ఫ్లెక్సీని కాళ్ళతో తొక్కిన నాయకులు ఇప్పుడు గొప్ప నేతగా చంద్రబాబును అభివర్ణిస్తున్నారని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ ను ఉద్దేశించి అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే పథకాలు ఎన్నో అమలు చేశారని అన్నారు. తాను ఓవర్ కాన్ఫిడెన్స్ తో మాట్లాడడం లేదని ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతున్నానని అన్నారు. గూడూరు నియోజకవర్గంలో వైసిపి డబుల్ డిజిట్ తో గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఎన్నికల్లో గూడూరు ప్రజలు నమ్మకద్రోహులకు రాజకీయ సమాధి కట్టబోతున్నారని ఘాటుగా విమర్శించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి,నాగరాజు,వాకాటి ప్రభాకర్,మహేంద్ర యాదవ్,కొండూరు సునీల్ రెడ్డి,హరి,గారా వంశీ,యోగి తదితరులు పాల్గొన్నారు.



# నేటినుంచి కెసిఆర్ బస్సుయాత్ర

**బస్సుకు తెలంగాణ భవన్‌లో పూజలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 23(శ్రీచక్ర):**

బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

# టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ అన్నను గెలిపించండి



**కోట, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గం నుండి టీడీపీ తరపున పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ ని గెలిపించాలని కోట టీడీపీ నాయకులు ప్రజలను కోరుతున్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని ఆకుతోట వీధి లో ఉన్న ప్రతి కుటుంబాన్ని కలిసి టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ పాశం సునీల్ అన్నకు ఓటు ను వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా టీడీపీ తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ తరపున ఎమ్మెల్యే గా పాశం సునీల్ కుమార్ ని గెలిపించుకునే దిశలో ముమ్మరంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తూపిలి రాధాకృష్ణా రెడ్డి,తీగల సురేష్ బాబు,ఎంపిటిసి షంషుద్దిన్,బాబు,నౌషద్,బీజేపీ నాయకులు,జనసేన నాయకులు ఉన్నారు.

## స్విమ్మింగ్ పోటీలలో నేషనల్స్ కి సెలెక్ట్ ఐన గూడూరు విధ్యార్థిని శ్రవంతిని సన్మానించి అర్ధిక సహాయం చేసిన శ్రీకంటి రామ్మోహన్ రావు, ఎల్లసిరి గోపాల్ రెడ్డి.





**గూడూరు రూరల్, ఏప్రిల్ 23 (శ్రీచక్ర):**

గూడూరు డిఆర్ డబ్ల్యు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వాలయానందపురం కు చెందిన దాసరి.శ్రవంతి మార్చిలో తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని గెలుపొంది జాతియ స్థాయిలో సెలెక్ట్ అయ్యింది.గూడూరు పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టిన శ్రవంతి ని ప్రోత్సహించేందుకు. ఎల్లసిరి.గోపాల్ రెడ్డి,కంటి రామ్మోహన్ రావు, శ్రవంతిని సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎల్లసిరి.గోపాల్ రెడ్డి,శ్రీకంటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ గూడూరుకు చెందిన శ్రవంతి స్విమ్మింగ్ లో జాతీయ స్థాయిలో గెలుపొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శ్రవంతి అమ్మ గీతమ్మ తదితరులు పాల్గోన్నారు.

## మేరిగ మురళి నామినేషన్‌కు బయలుదేరిన కేశవరం వైసీపీ నాయకులు

**కోట, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**



గూడూరు లో జరిగిన వైస్సార్సీపీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ. మురళీధర్ నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం కోట మండలం కేశవరం గ్రామ పంచాయతీ నుండి సుమారు 150 మంది కార్యకర్తలు,అభిమానులు హాజరు కావడం జరిగింది.వైసీపీ నాయకులు అందరూ కొండుగుంట గ్రామంలో కలిసి గూడూరు కు వెళ్లడం జరిగిందని కేశవరం సర్పంచ్ భర్త వైసీపీ సీనియర్ నాయకులు శ్రీరామ్.గురుస్వామి,చిట్టేడు మాజీ సొసైటీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్ లు తెలిపారు.ఈ కార్యక్రమానికి బయలుదేరిన కేశవరం సర్పంచ్,సచివాలయ కన్వీనర్ శ్రీ రామ్ గురుస్వామి,చిట్టేడు సొసైటీ మాజీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్ ఉలవకాయల ప్రసాద్, ఉపసర్పంచ్ ముమ్మడి సుబ్బయ్య,మాజీ సొసైటీ డైరెక్ట్ ముమ్మడి శ్రీనివాసులు సీనియర్ వైసీపీ నాయకులు విగ్రహాల రఘురామయ్య,ఇరగరాజు నాగేశ్వర్ రావు,ఉల్లిపాల మురళి,కొలుకులూరు నాగరాజు,మల్లి చెంచయ్య, మల్లి శ్రీను,కసుమూరు రమణయ్య,కసుమూరు బాలయ్య,వంగిపూరి వెంకటకృష్ణ,గజ్జల సుబ్బారావు,వంగపూరి వెంకటయ్య,కసుమూరు భాస్కర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించాలి





- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గూడూరును నెల్లూరులో కలుపుతాం
- ప్రచారంలో బిజెపి నాయుకులు

**గూడూరు, ఏప్రిల్ 23( శ్రీచక్ర) :**

ఎన్డీయే కూటమి అభ్యర్థులుగా తిరుపతి ఎంపిగా పోటీ చేస్తున్న డాక్టర్ వరప్రసాద్ రావు,ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశిం సునీల్ కుమార్ లకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి నాయకులు ఓటర్లను కోరారు.మంగళవారం గూడూరు పట్టణం తూర్పు వీధి, అరుకాళ్ల మండపం, పూలతోట ప్రాంతాల్లో బీజేపీ అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు,బిజెపి నాయుకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ ప్రచారం చేపట్టారు.ఈ ప్రచారంలో భాగంగా ఆధ్యాత్మిక గురువు సునీల్ కుమార్ నిర్వహిస్తున్న హనుమ జయంతి పూజాకార్యక్రమాల్లో పాల్గొని కూటమి అభ్యర్థులు గెలుపు కోసం పూజలు చేయించి సునీల్ కుమార్ స్వామి నుండి ఆశీర్వాదం తీసుకొన్నారు.అనంతరం మే నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పార్లమెంటు భారతీయ జనతా పార్టీ బలపరిచిన,ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద్ రావు గుర్తు కమలం మీద, గూడూరు అసెంబ్లీ తెలుగుదేశం బలపరిచిన ఎన్డీఏ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద, మీ పవిత్రమైన ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో,దేశంలో ఎన్డీఏ బలపరిచిన తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే, రైతులకు, యువతకు, మహిళలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి చెందే బాటలో ఏర్పరుస్తారన్నారు. ఎన్డీఏ కూటమి టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే నెల్లూరు జిల్లాలో కలుపుతారని హామీ ఇచ్చారు. ఈ ప్రచారకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి.. గుంజి శ్రీనివాసరావు, పట్టణ యువ నాయకులు కే దయాకర్, పట్టణ ఓపీసీ అధ్యక్షులు.. కటికాల సురేష్ పాల్గొన్నారు.

# కల్కిలో అశ్వత్థామగా అమితాబ్



మహాభారతంలోని ఒక పాత్ర అశ్వత్థామ. సప్త చిరంజీవులుగా పేరుగాంచిన అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడులలో అతను ఒకడు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ఇందులో ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా కనిపించనున్నట్లు తెలుపుతూ ఆయన పాత్రను పరిచయం చేసింది. శరీరంపై గాయాలతో, చిరిగిన వస్త్రాలు కట్టుకుని అమితాబ్ కనిపించారు. ఒక షాట్‌లో యంగ్ అమితాబ్ నుదుటిపై మణి కనిపిస్తుంది. 'ద్వాపర యుగం నుంచి దశావతారం కోసం ఎదురు చూస్తున్నా. ద్రోణాచార్య తనయుడు అశ్వత్థామని..' అని అమితాబ్ చెప్పడంతో ఇంతకీ ఎవరాయన అని నెటిజన్లు గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. శ్రీకృష్ణుడు అతనికి ఇచ్చిన శాపం ఏంటన్న ఆసక్తి నెలకొంది. పాండవులు, కౌరవులకు గురువైన ద్రోణుని ఏకైక కుమారుడు అశ్వత్థామ. అతడి తల్లి కృపి. ద్రోణుడి తపస్సుకు మెచ్చి, శివుని వరం వల్ల అతడు నుదుటిపై మణితో జన్మిస్తాడు. ఆ మణి ప్రభావం కారణం ఇతర మానవులతో పోలిస్తే, ఆకలి, దప్పుల నుంచి రక్షణ పొందగలడు. అర్జునుడితో సమానంగా ధనుర్విద్యలో నైపుణ్యం సాధిస్తాడు.ద్రోణాచార్యుడు పాండవ సైన్యంపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన ధర్మరాజు 'అశ్వత్థామ హతః..' అని గట్టిగా చెప్పి.. 'కుంజరః' అని నెమ్మదిగా అంటాడు. తన కుమారుడే మరణించాడనుకుని ద్రోణాచార్యుడు యుద్ధంలో అస్త్ర సన్యాసం చేస్తాడు. ఇదే అదనుగా భావించిన దృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యుడిని చంపేస్తాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో కర్ణ దుర్యోధనాదులు, ఇతర కౌరవ సైన్యాన్ని మట్టుబెట్టి మహాభారత యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. తండ్రి మరణం, స్నేహితులైన కౌరవులు నశించడం సహించలేకపోయిన అశ్వత్థామ తీవ్ర కోపంతో తన తండ్రి అనుగ్రహించిన బ్రహ్మ శిరోనామకాస్త్రాన్ని 'అపాండవీయం అవుగాక' అని ప్రయోగిస్తాడు. పోటీగా అర్జునుడు కూడా అదే అస్త్రాన్ని ప్రయోగిస్తాడు. పెద్దల సూచన మేరకు అర్జునుడు తన అస్త్రాన్ని వెనక్కి తీసుకుంటాడు. అశ్వత్థామ ప్రయోగంతో ఉత్తర గర్భం విచ్ఛినమవుతుంది. అశ్వత్థామ కుటిల బుద్ధికి కోపోద్రిక్తుడైన శ్రీకృష్ణుడు అతడి తలపై ఉన్న సహజ మణిని తీసి శపిస్తాడు. 'ఒంటి నుంచి రక్తం కారుతూ దుర్గంధంతో, ఆహారం దొరక్క మండిపోతున్న శరీరంతో ఈ భూమ్మీదే తిరుగు' అని పేర్కొంటాడు. బ్రహ్మశిరోనామకాస్త్ర ప్రయోగం వల్ల ఉత్తర గర్భంలో మరణించిన శిశువును కృష్ణుడు తన యోగమాయతో ప్రాణంపోసి బతికిస్తాడు. ఆ బిడ్డ పుట్టిన తర్వాత ప్రతి ఒక్కరినీ పరీక్షగా చూస్తుండటంతో అతడికి పరీక్షిత్ అని పేరు పెడతారు. 'కల్కి'లో అమితాబ్ అశ్వత్థామగా కనిపిస్తుండటంతో ఆ పాత్రపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో దీపికా పదుకొణె, కమల్‌హాసన్, దిశా పటానీ, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రం రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది.

# పది పరీక్షల్లో మండల స్థాయి టాపర్‌కు అభినందనలు

**కోట, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**



కోట మండల స్థాయిలో అత్యధిక మార్కులు కోట బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి టి.పవన్ పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మండల టాపర్ గా 593 మార్కులు సాధించడం జరిగింది. మంగళవారం బీసీ గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ నారాయణ,ఉపాధ్యాయుల సమక్షంలో స్థానిక కోట ఎంఈఓ ధారా.మస్తానయ్య అభినందనలు తెలియజేసి టి.పవన్ కు స్వీట్స్ తినిపించడం జరిగింది. అనంతరం బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరావు మాట్లాడుతూ పవన్ మంచి మార్కులు సాధించడానికి ఉపాధ్యాయుల అందరి సమిష్టి కృషి అని తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

- కోట ఎంపిడిఓ శంకరయ్య



**కోట, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

ప్రతిఒక్కరూ మీ పవిత్రమైన ఓటును తప్పక వినియోగించుకోవాలని కోట ఎంపిడిఓ శంకరయ్య అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని మద్దాలి పంచాయతీ 191 పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా మద్దాలి కండ్రిగ నందు ప్రజలతో ఓటు వినియోగం పై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించారు.ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.అంతేకాకుండా గ్రామాల్లో ఓటు ని సద్వినియోగం చేసుకునేలా గ్రామస్థులును చైతన్యవంతం చేశారు.

# పిఠాపురంలో జనసేనాని నామినేషన్

- పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300
- అఫిడవిట్‌లో పేర్కొన్న నేత

**కాకినాడ,ఏప్రిల్23(ఆర్ఎన్ఎ):**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.. పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నటుడు నాగబాబు, పిఠాపురం టీడీపీ ఇంచార్జి వర్మ పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులోని నివాసం నుంచి పవన్ భారీ ర్యాలీగా బయల్దేరారు. ఈ ర్యాలీ చేబ్రోలు నుంచి పిఠాపురంలోని పాదగయ క్షేత్రం వరకు కొనసాగింది. జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ జాతీయ జెండా పట్టుకుని ప్రజలకు అభివాదం చేస్తుండగా ర్యాలీ ముందుకు సాగింది.ఈ సందర్భంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు జనసేనాని తెలిపారు. గత 5 ఏళ్లలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300 (నూట పద్నాలుగు కోట్ల 76 లక్షల 78 వేల 3 వందల రూపాయలు)గా ఉంది. తన సంపాదనకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ.47,07,32,875 (47 కోట్ల 7 లక్షల 32 వేల 8 వందల డెబ్బై ఐదు రూపాయాలు), జీఎస్టీ రూపంలో మరో రూ.28,84,70,000 (28 కోట్ల 84 లక్షల 70 వేల రూపాయలు) పవన్ కళ్యాణ్ చెల్లించారు. ఎన్నికల అఫిడవిట్ లో పవన్ కళ్యాణ్ తన అప్పుల గురించి వెల్లడించారు. పవన్ కళ్యాణ్ కు ఓవరాల్ గా అప్పులు రూ.64,26,84,453 (64 కోట్ల 26 లక్షల 84 వేల 4 వందల 53 రూపాయలు) ఉన్నాయి. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ.17,56,84,453 (17 కోట్ల 56 లక్షల 84 వేల 4 వందల యాభై మూడు రూపాయలు) అప్పుగా తీసుకున్నారు. వ్యక్తుల నుంచి పవన్ కళ్యాణ్ తీసుకున్న అప్పులు రూ.46,70,000 (46 లక్షల 70 వేల రూపాయలు) ఉన్నాయి. పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ.17,15,00,000 ఉన్నాయి. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు. వివిధ సంస్థలకు రూ.3,32,11,717 (రూ.3 కోట్ల 32 లక్షలు) విరాళాలు అందచేశారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**